

# వైద్యులకు అండగా నిలుస్తా..


ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

4 లో

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



ఖమ్మం

సోమవారం | 14 | ఏప్రిల్, 2025 | పేజీలు 4



# రూ.128 కోట్లతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర మండలంలో 12 కోట్ల 75 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** 128 కోట్లతో పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తున్నామని మధిర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, మధిర మండలంలో పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మధిరలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 128 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు, వంగవీడు గ్రామంలో వంగవీడు నుండి నక్కలగరుబు వరకు 5 కోట్ల 25 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కృష్ణాపురం గ్రామంలో కృష్ణాపురం నుండి భవాన్లపురం వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆత్కూరు గ్రామంలో ఆత్కూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముస్లిం కాలని వయా పిల్లిగుట్ట వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని అన్నారు. మధిర పట్టణంలో

- మిగతా 2లో



# అక్రమ సంబంధంతో భర్తను హత్య చేసేందుకు కుట్ర

- హత్య చేయించేందుకు 20లక్షల సుపారీ... అడ్వాన్స్‌గా 5లక్షలు
- 5గురు నిందితులు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు
- ఆయుధాలు, 90 వేల నగదు, 5సెల్ ఫోన్స్, కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్

2 లో



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- వరదలతో దెబ్బతిన్న కాలువల మరమ్మతులు
- వేసవి ముగిసేలోగా కాలువ పూడికతీత
- ప్రతి ఎకరాకు సాగునీరే సీఎం రేవంత్ లక్ష్యం....
- ఎన్ఎస్పి సిఈ రమేష్‌కు మంత్రి తుమ్మల ఆదేశం



4 లో



# రైతు కంట కన్నీరు

## ఈదురుగాలులతో వానరాళ్ల వర్షం

**నెలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి మండల కేంద్రం తో పాటు మండలంలోని అయా గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో పాటు వానరాళ్ళ వర్షం పడుతుంది. మధ్యాహ్నమంతా ఉబ్బతో ఉక్కురుబుక్కున మండల ప్రజలకు ఇప్పుడు చల్లగా వర్షం పడుతుండటంతో మండల ప్రజలకు కాస్తా ఉపశమనం కలిగింది. కానీ మొక్కజొన్న, వరి ధాన్యం, మిర్చి రైతులకు నష్టమనే చెప్పాలి. మండలంలో కొనుగోలు కేంద్రంలో దాన్యం ఆరబోసిన రైతులకు ఈ వర్షంతో నష్టం వాటిని వాటిలిందని, రైతులు వాపోతున్నారు. చేతికొచ్చిన పంట నీలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని పలువు రైతులు కోరుకుంటున్నారు.



## ఉప్పలమ్మ వేడుకలో పాల్గొన్న రాయల, దుర్గాప్రసాద్



**నేలకొండపల్లి, 13 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన ఉప్పలమ్మ వేడుక కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి. మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతులు అంజిని, భద్రయ్య, గట్టిగుండ్ల విజయ్, జెర్రిపోతుల సత్యనారాయణ. కడియాల నరేష్, సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 128 కోట్లతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి )

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమకురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవర్ లైన్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 ఎస్.టి.పి. ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయ పట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మదుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్. పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం, గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నేడు మధిర మండలంలో వివిధ గ్రామాలలో 12 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, మధిర తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ., ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నెల నెలా వైద్య శిబిరంలో 143 మంది రోగులకు వైద్యసేవలు



**నెలకొండపల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 28వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 143మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండీ జనరల్ మెడిసిన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబీబీఎస్ , వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి , మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, , ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్ ,వసుంధర ఒకేషనల్ విద్యార్థులకు, ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే వీ రెడ్డి, సభ్యులు కొంగర నారాయణరావు,ఎస్.కె జమాల్ పాషా, మరియు వాలంటీర్ సేవలు అందించినవారు వల్లంచెట్ల భాస్కరరావు,మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు , సామాల మల్లికార్జున్, బొడ్డు బాబురావు, డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# సుబ్లేడ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ 2000 నుండి 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా విజయవంతంగా చేసుకోవడం జరిగింది. గురువులను గౌరవించి సన్మానించి ఆ రోజుల్లో చదువుకున్న నాటి జ్ఞాపకాలను తీపి ముచ్చట్లను విద్యార్థుల భవిష్యత్తును ఆటపాటలు గుర్తుతెచ్చుకొని సంతోషంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పటి స్కూలు హెచ్ఎం ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకట్ నారాయణ, పుల్లారావు, రఘునాథ్, బ్రహ్మాచారి, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునిలు లక్ష్మికుమారి, భాగ్య రేఖ, వసుంధర, విద్యార్థులు యతాకుల నాగేశ్వరావు, ఎం శ్రీకాంత్, శ్రీనాథ్, జి శ్రీకాంత్, యాకుబ్ రెడ్డి, జావిద్ ఖాన్, రాజు, ఈ నరేష్, డి నరేష్, శేఖర్, మలుసుర్, రాందాస్, అశోక్, సుమన్ నాయక్, సంధ్యా, కృష్ణవేణి, దుర్గ, మల్లేశ్వరి, స్వరూప, ప్రవళిక అనిత, నాగమణి చరిత్ర విద్యార్థులు పాల్గొని బాల్యంలో నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందించారు.



# వివాహేతర సంబంధంతో భర్తను హత్య చేసేందుకు కుట్ర

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపూరం గ్రామా నికి చెందన తొట దర్మ అనే వ్యక్తి భార్యతో అదే గ్రామానికి చెందిన కొండూరి రామంజనేయులు ఏరాము అనే వ్యక్తి కి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భర్త దర్మకు ఈ అక్రమ సంబంధం విషయం తెలిసి భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఎలాగైనా ప్రియురాలి భర్త అడ్డు తొలగించి అక్రమ సంబంధం కొనసాగించాలని హత్య కు ప్రణాళిక రచించిన A1 నిందితుడు కొండూరి రామంజనేయులు ముందుగా ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామానికి చెందిన A2 దంతాల వెంకట నారాయణ ఏ రాము అనే వ్యక్తి దర్మ ను హత్య చేయాలనే విషయాన్ని వివరించాడు. దాంతో వెంకట్ తన స్నేహితుడైన రౌడీ షిటర్ అయిన A3 పగాడాల విజయ్ కుమార్ ఏచంటి'ని A1 నిందితుడుకు పరిచయం చేశాడు. హత్య కు 20 లక్షల రూపాయలు సుపారీ గా ఒప్పుకున్నారు. అడ్వాన్స్ గా 5 లక్షలు తీసుకొన్నారు. పధకం ప్రకారం గత నెల 12 న (మార్చి 12) శశి డాబా దంసాలపురం వద్ద తోట దర్మ ను కిడ్నాప్ చేసిన నిందుతులు పలు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి A1 నిందుతుడుకు వీడియో కాల్ ద్వారా దర్మ ను చూపించి నిర్ధారించుకున్నారు. హత్య చేస్తామని మరికొంత డబ్బు చెల్లించాలని రాము ను నిందుతులు అడిగారు. కాల్ కట్ చేసిన రాము పలుమార్లు కాల్ చేసిన స్పందించలేదు.. దింతో విసుగు చెందిన నిందుతులు బంధించిన దర్మ ను బెదిరించి ఫోన్ పే ద్వారా లక్ష యాబై వేల రూపాయల నగదు, బంగారు గొలుసు తీసుకొని వదిలి పెట్టి వెళిపోయారు. బాధితుడు దర్మ తనకు ప్రాణహాని వుందని ఏప్రియల్ 11 న ఇచ్చిన ఫిర్యాదుతొ కేసు నమోదు చేసి టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో విచారణ జరిపిన ఖానాపురం హవేలీ పోలీసులు ఆదివారం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో సమావేశం అయినట్లు అందిన విశ్వసనీయ సమాచారంతొ నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. నిందుతుల నుండి 1) రెండు కత్తులు, 2) ఎయిర్ గన్, 3) 90 వేల నగదు, 4) సెల్ ఫోన్లు, 5) కారు TS 04 EH5679 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.





# 33KV, 11KV ఫీడర్లపై ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల (FPIs) ఏర్పాటు

## విద్యుత్ సూపరెంటింగ్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యుత్ సరఫరా వ్యవస్థలో 33KV, 11KV సుదూరమైన లైన్లలో ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు (FPIs) పెడుతున్నామని, బ్రేక్ డౌన్ సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక కారణాల వలన లైన్ మొత్తం తనిఖీ చేసే అవసరం లేకుండా, విద్యుత్ అంతరాయాలు కలిగిన భాగాన్ని ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ విభజిస్తుంది. తద్వార అంతరాయం ఏ భాగంలో జరిగింది అనే విషయాన్ని వెంటనే విశ్లేషించి అక్కడికే వెళ్లి అట్టి విద్యుత్ అంతరాయాన్ని పున్నరుద్ధరణ చర్యలు చేపట్టడం ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చుని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, ఇనుగుర్తి శ్రీనివాసాచారి పేర్కొన్నారు. ఇట్టి ప్రాముఖ్యత గల ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను (FPIs) 33KV మరియు 11KV విద్యుత్‌లైన్లలో అంతరాయాలు గుర్తింపు మరియు వాటి నివారణ ప్రక్రియను వేగవంతం చేయుటకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలోని 18, 33KV విద్యుత్ ఫీడర్లలో 78 ప్రదేశాలను మరియు 37, 11కేవీ విద్యుత్ ఫీడర్స్ లో



170 ప్రదేశాలను FPIsలను బిగించడానికి సాంకేతిక వ్యూహాత్మక ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల పెట్టడం వలన విద్యుత్ అంతరాయము జరిగిన భాగాన్ని త్వరితగతిన గుర్తించి, సమయాన్ని తగ్గించేందుకు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణను వేగవంతంగా చేపట్టేందుకు దోహదపడుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి సాంకేతిక పద్ధతులను అవలంభిస్తున్నామని, తద్వారా అంతరాయాల సమయం చాల వరకు తగ్గి మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి దోహద పడుతుందని స్పష్టం చేశారు.

# అంగడి పద్మకు నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ సిపిఎం నాయకుడు అంగడి వీరస్వామి సతీమణి అంగడి పద్మ 50 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, అంగడి పద్మ పార్థీవ దేహాన్ని సందర్శించి అరుణ పతాకం కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మాద్దినేని రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ డి బషీరుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగడి పద్మా మృతి పార్టీకి తీరని లోటని పిండిప్రోలు సర్పంచ్ గా వీరస్వామి ఎన్నో ప్రజా సేవలందించిన దానిలో కీలక పాత్ర పోషించారని ఎర్రజెండా ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో తన వంతు పాత్ర పోషించారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ రావు, సీనియర్ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు, దాసరి మహేందర్, పప్పుల ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకుడు దొండేటి ఆనందరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, రాయల రాజ్ కుమార్, రాజా, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, కాంగ్రెస్ మండల నాయకులు దొడ్డ



గురవయ్య, రావూరి యాకుబు రావు, చామకూరి శ్రీనివాస్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు తాతా రవీందర్, సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, కాంపాటి బాబురావు, దొడ్డ లింగస్వామి, పప్పుల ఉపేందర్, నాగటి సురేష్, దొండేటి నిర్మల్ రావు, రామన బోయిన రవి, చిట్టెంనోజు కరుణాకర్ రెడ్డి, పిట్టల పాపారావు, మల్లెబోయిన యాదగిరి, చామకూరి వీరన్న, టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు, పప్పుల చిన్న ఉపేందర్, గుడివాడ నవీన్, రావింఢ్ల సుందరయ్య, పాపాయిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి జాలా ఉమేష్, పరికపల్లి బుచ్చి రాములు, రావూరి సురేందర్, కిన్నెర వెంకన్న, కామల్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


# అడవి బిడ్డలకు నిత్యావసర వస్తువులు వితరణ

**తల్లాడ, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ పట్టణ నివాసి గుఱ్ఱం శేషగిరిరావు వారి కుమారుడూ అయినా కి,,శే,,కాంతరావు గారి జ్ఞాపకార్థం 1 లక్ష రూపాయల వ్యయంతో త్రాగు నీరు చేతి పంపు నిర్మించిన సంగతీ విధితమే. నేడు 5వ వార్షికోత్సవం సందర్భంగా 50 కేజీలు బియ్యం,15 కేజీలు వంట నూనె,బట్టలు,బెల్లం, సున్నుండలు,పల్లీ పట్టీలు, చాక్లెట్స్,బిస్కెట్స్,పేస్టులు, బ్రెస్ లు,మరియు చెప్పులు అందించారు.గ్రామీణ ప్రాథమిక వైద్యులు సామాజిక కార్యకర్త ప్రజా శ్రేయోభిలాషి ఎన్కూర్ నివాసి కోలిశెట్టి నరేష్ ,,హ్యాండ్ ఆఫ్ ఓప్,, వైద్య బృందానికి బోజన ఖర్చుల నిమిత్తం 5,116, శీతల పానీయాలు, మంచినీళ్లు,అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దాతలు గుఱ్ఱం శేషగిరి, నరేష్ కొలిశెట్టి మాట్లాడుతు మీ లాంటి సేవకులకు మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి, ఈ పేద అడవి కోయ బిడ్డలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ప్రాథమిక వైద్యం మరియు ఔశదములు అందిస్తున్న అంటూ వివరించారు. ఈ కార్యక్రంలో డాక్టర్ శ్రీనివాస్ యన్ జీ ఓ, నాతరి రంజిత్, సీతా, సైదామ్మ, అబ్దుల్ అబీబ్, మున్నిస బేగం, కావేటి రాధా కృష్ణ మూర్తి, ఐతా, మల్లా, కోశయ్య, సమ్మక్క, కేసమ్మ, ఉంగి, బీమ్లా, జోగా పాల్గొన్నారు.





## వనజీవి పద్మశ్రీ దరిపల్లి రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన పోశం



**కూసుమంచి, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామానికి చెందిన తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జునప్రకృతి ప్రేమికుడు, కోటి మొక్కలు నాటి వనజీవి గా ప్రసిద్ధి చెందిన గొప్ప సామాజికవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య మృతి చెందారని తెలుసుకొని ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లోని ఆయన స్వగృహం నందు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆకస్మిత మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ ఈనాటి రోజులలో అసాధ్యమని భావించి,పర్యావరణ పరిరక్షణ కే తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పద్మశ్రీ రామయ్య ని కొనియాడారు. ఒక సామాన్య వ్యక్తిగా మొక్కలు నాటడం ద్వారా సమాజాన్ని చైతన్య వంతులను చేసిన పద్మశ్రీ రామయ్య మరణం మనందరికి తీరని లోటని, అయన చూపిన మార్గం అందరు ఆదర్శంగా తీసుకొని పర్యావరణాన్ని ప్రేమించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మొక్కలు నాటే ఉద్యమంలో రామయ్య వెన్నంటి నడిచిన వారి సతీమణి జానమ్మ కి, కుటుంబ సభ్యులకు పోశం నాగార్జున ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.

## ఆళ్ల సత్యావతికి నివాళులర్పించిన శీలం వెంకట నర్సిరెడ్డి..



**తల్లాడ(వైరా), ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి న్యూస్) :** లివైరా మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన ఆళ్ల సత్యా వతి ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమె దశదినకర్మ గ్రామంలోని కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కుటుంబ సభ్యులు ఆర్కే నాయుడు, ఆళ్ల శివ, స్థానికులు ఉన్నారు.



## వాల్యాతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం రూరల్ మండలంలోని వాల్యాతండాలో రైతులు పండించిన సన్న రకం ధాన్యం సేకరించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అధికారులతో మాట్లాడుతూ.. కొనుగోళ్లలో జాప్యం లేకుండా సమర్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, స్థానిక నాయకులు పాపా నాయక్, జరపుల లక్ష్మణ్, ధరావత్ బాబు, రూప్ సింగ్, మార్తు ఉపేందర్, అజ్మీరా వెంకన్న, బానోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్లపాడు గ్రామంలో శాబాదు సత్యనారాయణ రెడ్డి చనిపోగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కాచిరాజు గూడెం గ్రామంలో గుడిసుట్టు చిన్నలాలయ్య మరణించగా... వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, గుడిసుట్టు వెంకటేశ్వర్లు, నరసింహారావు, బోసు రెడ్డి, ఇడప నరసింహారావు, వెంకటరెడ్డి, ఉపేందర్, సంపెట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లు అమలకు నిరసనగా సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వక్ఫ్ బిల్లు అమలుకు నిరసనగా ముస్లింలు, క్రైస్తవులు ఆదివారం వైరాలోని మసీదు నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం, క్రైస్తవ పెద్దలు మాట్లా డుతూ వక్ఫ్ బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని అన్నారు ఈ బిల్లుకు నిరసనగా శాంతియుతంగా తమ నిరసనను చేపడుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో సయ్యద్ అన్వర్, సోన్ సాహెబ్, రసూల్ ,రెహ్మాన్ ,మద్దెల రవి, పనితీ సైదులు, చిన్ని , సూతకానీ శ్రీకాంత్ ,గారపాట అశోక్, అప్పం సురేష్, మనోహర్, కౌసర్ ,మీరా రెహ్మాన్, అక్రమ్, వలిజాన్ ,నయీమ్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందని, రైతు అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ కెనాల్ ఆధునికరణ, మరమ్మత్తులు, తదితర అంశాలపై సూర్యాపేట ఖమ్మం సి రమేష్ బాబు తో మంత్రి తుమ్మల మాట్లాడారు. గత ఆగస్టు నెలలో వచ్చిన అకాల వర్షాలు వరదలకు కాలవలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మే నెల ఆఖరి వరకు కాలువల ఆధునికరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. చివరి ఆయకట్టు భూములకు సైతం నీరందించేలా పటిష్ట ప్రణాళికలతో నాణ్యత ప్రమాణాలు పాటించేలా మరమ్మత్తులు ఆధునికరణ చేయాలని సూచించారు. అకాల వర్షాలు వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. క్షేత్రస్థాయి కాలువలను పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన అన్నిచోట్ల మరమ్మత్తులు, ఆధునికరణ, కాలువ కట్టల బలోపేతం, బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు.

**రైతు ప్రయోజనాలకు పెద్దపీట..**

గత ఏడాది వచ్చిన అకాల వర్షాలు వరదలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక కాలువలు చెరువుల గండ్లు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలలో భాగంగా ఆయా కాలువల మరమ్మత్తులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రధాన వనరుగా ఉన్న ఎన్ఎస్పి కాలువల ద్వారా చివరి భూములకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం సాగునీటిని విడుదల చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పలుగుల మరమ్మత్తులు ఆధునికరణ చేయాలన్నారు. రైతు ప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

**ప్రతి ఎకరాకు సాగునీరు లక్ష్యం..**

తెలంగాణను పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీడు భూముల లేని తెలంగాణగా మార్చేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. చివరి ఆయకట్టు భూములకు సైతం సకాలంలో నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ చివరి ఎకరాకు నీరు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

**దేశానికే తలమానికంగా తెలంగాణ..**

తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. తెలంగాణ పంట ఉత్పత్తులలో ధాన్యాగారంగా నిలుస్తుందని వెల్లడించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు నెలవుగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని పేర్కొన్నారు. రైతు ఇంట సిరులు కురిపించేలా ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు.

**నాణ్యతలో రాజీలేదు...**

నాణ్యత పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా పనిచేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. సరైన సమయంలో నాణ్యత ప్రమాణాలతో పనులు సజావుగా చేపట్టాలన్నారు. ఇది నిర్వహణలో అలసత్వం లేకుండా సమన్వయంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు విత్తనాలు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.

# జాతరలో ఆకట్టుకున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు

## మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు దంపతులు పూజలు

**తల్లాడ, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి న్యూస్) :** అంకమ్మ తల్లి జాతర ప్రారంభమై నేటికీ నాలుగ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు అష్టోత్తర సహస్రనామము, కుంకుమార్చన,గోత్రనామాలతో పూజలు, బోనాలు, కుంకుమ పూజ,వాహన పూజ తదితర కార్యక్రమాలతో నాలుగో రోజు జాతర జరుగునని దేవాలయ కమిటీ ఆదివారం తెలియజేశారు. అదేవిధంగా జాతర ఆఖరి రోజు సోమవారం అమ్మవార్లకు ప్రత్యేక దైవదర్శనాలు, మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం,ఉదయం నుండి అత్యధిక ప్రభలతో,ప్రజలతో కోలాట నృత్యాలతో,కళా సాంస్కృతిక ప్రదర్శనలతో,భక్త జన భజన బృందాలతో, ప్రత్యేక వాలంటీర్ పహారాతో భారీ ఊరేగింపు జరుగుతుందని జాతర ఆఖరి రోజు కావడం చేత అనేక ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా పాల్గొంటారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండాలని,ఈ మహా జాతరలో వృద్ధులు, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఏదైనా అత్యవసరమైతే దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్క్ కు సమాచారం అందజేయాలని జాతర కమిటీ భక్తులను ఒక



ప్రకటనలో కోరింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మలపల్లి రమేష్,దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి,నున్నా వెంకటేశ్వర్లు,దొడ్డ రాము, రాయపాటి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# వైద్యులకు అండగా నిలుస్తా..

## ఐఎంఏ వైద్యుల పునశ్చరణ తరగతుల ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ప్రజలకు వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్లందరికీ అండగా నిలుస్తానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ ) ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన డాక్టర్ల పునశ్చరణ శిబిరాన్ని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య జాగ్రత్తపై ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు. పార్కింగ్ అనుమతుల విషయంపై కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, లైసెన్స్ క్లియరెన్స్ సమస్య పరిష్కారానికి కూడా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ



కార్యక్రమంలో వైద్యులు కంభంపాటి నారాయణరావు, బొల్లికొండ శ్రీనివాస రావు, కుసుమరాజు రవికుమార్, సతీష్ నారాయణ చౌదరి, జీవీ. మురళి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.